


## నూతన సంవత్సర సంబరాలు, శుభాకాంక్షలతో
# బీద నివాసం పండుగ వాతావరణం



**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త -వైద్యం** తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషుల తాకిడితో బీద నివాసం కిటకిటలాడింది. బీదకు శుభాకాంక్షలు తెలిపేందుకు భారీ గజమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలతో జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున టీడీపీ నేతలు తరలివచ్చారు. బీదకు శుభాకాంక్షలు తెలిపినవారిలో ప్రజా ప్రతినిధులు, పోలీసు యంత్రాంగం, పలు విభాగాలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు ఉన్నారు. పోటెత్తిన అభిమానంకు ముగ్ధులైన బీద రవిచంద్ర రోజులో పూర్తి సమయాన్ని కార్యాలయానికి కేటాయించి ఆత్మీయుల శుభాకాంక్షలు అందుకున్నారు. నూతన ఏడాది శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన టీడీపీ శ్రేణులకు బీద రవిచంద్ర మిఠాయిలు తినిపించి ఆనందం పంచుకున్నారు.



## కండలేరులో 61.02 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, జనవరి 1, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో గురువారం ఉదయానికి 61.02 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల, కండలేరు వరద కాలువ ద్వారా 1950 క్యూసెక్కుల నీరు జలాశయంలోకి వస్తుండగా జలాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 100 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 910 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1110 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

# అభివృద్ధి చేసి వాళ్ల నోర్లు మూయిస్తాం

- మంత్రి నారాయణ సంచలన వ్యాఖ్యలు
- ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న విమర్శలకు అభివృద్ధితో సమాధానం చెబుతాం
- స్మార్ట్ స్ట్రీట్ వద్ద ఘనంగా జరుపుకున్న న్యూ ఇయర్ వేడుకలు
- వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారాయణ
- ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్నాం
- వైసీపీ తీరు మారకుంటే ప్రజలే ఛీత్కరిస్తారు



**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త-వైద్యం** మాపై చేస్తున్న విమర్శలకు అభివృద్ధితో సమాధానం చెబుతామని, అభివృద్ధిని చూసి ఓర్వలేని కొంత మంది అవాకులు, చవాకులు పేలుతున్నారని, రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మండిపడ్డారు. నెల్లూరు నగరంలోని మైపాడు గేట్ సెంటర్ వద్ద ఉన్న స్మార్ట్ స్ట్రీట్ బజార్లో జరిగిన న్యూ ఇయర్ సంబరాల వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. స్మార్ట్ స్ట్రీట్ వద్ద ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి ఆట పాటలతో సందడి చేశారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు మంత్రి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. స్మార్ట్ స్ట్రీట్ నూతన సంవత్సర సంబరాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ షాపులు నిర్వహిస్తున్న మహిళలు చాలా ఆనందంగా ఉన్నారని, చక్కగా వ్యాపారాలు చేసుకుంటున్నారని తెలిపారు. 120 మంది మెప్మా మహిళలకు ఒక్కొక్కరికి తమ సొంత నిధి నుండి లక్ష రూపాయలు ఇచ్చినట్లు గుర్తు చేశారు. వాళ్ళ వ్యాపార అభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. అయితే కొంత మంది అభివృద్ధిని చూసి ఓర్వలేక అవాకులు చవాకులు చేసి మట్లాడుతున్నారని, ఏ వ్యాపారమైన నిలదొక్కునేందుకు సమయం పడుతుందన్నారు. ఆ చిన్న విషయం కూడా తెలియని కొందరు ఆరోపణలు చేస్తున్నారని, అవన్నీ పట్టించుకోవాల్సిన అవసరం కూడా తనకు లేదన్నారు. స్మార్ట్ స్ట్రీట్‌ని సక్సెస్ చేసి వాళ్ళ నోరు మూయిస్తామన్నారు. పేద పిల్లల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రారంభించిన వీఆర్ హైస్కూల్ పైన కూడా వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో 14 స్కూల్స్‌ని వీఆర్ తరహాలో వచ్చే విద్యాసంవత్సరానికి సిద్ధం చేస్తామని, విమర్శకులకు చేతలతో సమాధానం చెబుతామన్నారు. జూన్ 12 కల్లా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి పనులు పూర్తి చేస్తానన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్న ప్రభుత్వం మాదేనన్నారు. వైసీపీ సద్విమర్శలు సూచనలు ఇస్తే స్వీకరిస్తామన్నారు. వారి తీరు మారకుంటే ప్రజలే ఛీత్కరిస్తారని తెలియజేశారు. కమీషనర్ నందన్, ఇన్‌చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల చిన్నారులకు ప్రతి ఒక్కరు చేయుతనందించాలి
### సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**వెంకటాచలం జనవరి 1, ప్రభాతవార్త** మానసిక దివ్యాంగుల చిన్నారులకు ప్రతి ఒక్కరు చేయుతనందించాలి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలంలోని సెయింట్ జూడ్ చర్చ్ అనాథ శరణాలయంలో మనవడు రణదేవతో కలిసి దివ్యాంగుల చిన్నారులకు స్వీట్లు పండ్లు, దుప్పట్లు, పంపిణీ చేశారు. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా అనాధ ఆశ్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఇక్కడ పిల్లలు పెద్దలు 35 మంది, ఆశ్రయం పొందుతున్నారు అన్నారు. ఇలాంటి అనాధ ఆశ్రమాలకు ప్రతి ఒక్కరు తమ వంతు చేయుతనందించాలి కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాధారెడ్డి, చౌటుప్పల్ సహకార సంస్థ చైర్మన్ రాధాకృష్ణ నాయుడు వడ్డెర సంఘ డైరెక్టర్ మునుస్వామి, సండి రమేష్, మండల మణి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్ విడుదల



**ఆత్మకూరు, జనవరి1, ప్రభాతవార్త :** రోడ్డు భద్రతా మాసోత్సవాల నిర్వహణకు సంబంధించిన పోస్టర్‌లను, ఫ్లెక్సీలను, కరపత్రాలను గురువారం రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి విడుదల చేశారు. జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమీషనర్ బి.చందర్ ఆధ్వర్యంలో మంత్రి వాటిని విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం నుండి 31వ తేదీవరకు రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించనున్నామన్నారు. అందులో భాగంగా అవగాహనా సదస్సులను ముమ్మరంగా నిర్వహించనున్నా మన్నారు. వాహనాలతో ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. రోడ్డు భద్రత పట్ల , ప్రమాదాల నివారణకు అనుసరించాల్సిన జాగ్రత్తల గురించి రవాణా అధికారులు వాహన యజమానులకు, డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమంలో రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి మదాని, అధికారులు బాలమురళి, రఫి, పూర్ణచంరదరావు, మల్లిఖార్జునరెడ్డి, ఆత్మకూరు మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిపై గద్దలా పడ్డ కబ్జాదారు
- రెవెన్యూ హెచ్చరికలకూ లెక్కచేయని అక్రమదారి
- బోర్డు పీకేసి ధ్వంసం



**తోటపల్లి గూడూరు, జనవరి 1, ప్రభాతవార్త :** మండలంలోని ఈదూరు రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమిపై అక్రమ కబ్జా వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. 43వ సర్వే నంబర్‌కు చెందిన 1 ఎకరా 35 సెంటుల విలువైన ప్రభుత్వ భూమిని ఓ భూకబ్జాదారు ధైర్యంగా ఆక్రమించి, అధికార వ్యవస్థనే సవాల్ చేసే స్థాయికి వెళ్లిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ అక్రమ కబ్జాను గుర్తించిన స్థానిక యువకులు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. స్థలాన్ని పరిశీలించిన అధికారులు కబ్జాదారులకు నోటీసులు జారీ చేశారు. అయినా స్పందించకపోవడంతో పూర్వపరాలను సవివరంగా పరిశీలించి, ఆ భూమి పూర్తిగా ప్రభుత్వానిదేనని నిర్ధారించారు. ప్రభుత్వ భూమి అని స్పష్టం చేస్తూ అక్కడ ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేసి, బోర్డులు పీకినా, చింపినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని రెవెన్యూ శాఖ హెచ్చరించింది. అయినప్పటికీ అక్రమదారి అధికార హెచ్చరికలను సైతం లెక్కచేయకుండా రాత్రికి రాత్రే ఫ్లెక్సీ బోర్డును పీకేసి ధ్వంసం చేసినట్లు సమాచారం. సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన ఈ ప్రభుత్వ భూమిని అమ్మకానికి పెట్టేందుకు కబ్జాదారు ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలిసింది. అయితే భూమి ప్రభుత్వానికి చెందినదని తెలిసిన కొనుగోలుదారులు వెనుదిరిగినట్లు సమాచారం. ఈ ఘటనపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేయడమే కాకుండా, రెవెన్యూ శాఖ అధికారాన్ని అవమానించేలా బోర్డును పీకేసిన అక్రమదారుడిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణలో నిర్లక్ష్యం తగదని, లేకపోతే భూకబ్జాదారులు మరింత బరితెగిస్తారని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## నూతన సంవత్సరం 2026 సందర్భంగా జిల్లా ప్రముఖులకు మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు




**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త - వైద్యం** నూతన సంవత్సరం -2026 సందర్భంగా జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిల్లా ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్లాని, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని, సర్వేపల్లి ఎమ్మెల్యే చంద్రమోహన్‌రెడ్డిని, నెల్లూరు రూరల్ ఇన్‌చార్జి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, ప్రజల సంక్షేమం, అలాగే విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉండేందుకు జిల్లా యంత్రాంగంతో సమన్వయంతో పని చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

# 2025లో సూపర్‌సిక్స్‌తో సుపరిపాలన అందించాం

- రాష్ట్రంలో రామరాజ్యాన్ని నెలకొల్పుతున్నాం - రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి - దేవాదాయశాఖను ప్రక్షాళన చేస్తాం



**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సూపర్ సిక్స్‌తో సుపరిపాలన అందించి సూపర్ హిట్ కొట్టామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్న తనకు, కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉండటం గర్వకారణమని అన్నారు. గురువారం ఉదయం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆనం పాత్రికేయులతో ఇష్టగోష్టిగా మాట్లాడారు. తమ ప్రభుత్వ పాలనలో మీడియా కూడా ఎంతో కీలకంగా పని చేస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను చేరవేస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయిందని చెప్పారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**ఈ సందర్భంగా ఆనం మాట్లాడుతూ** ఏడాది చివరి రోజు కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించామని, కానీ కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేశారని విమర్శించారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత మెరుగైన పాలన అందిస్తామని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తల్లికి వందనం పథకం ద్వారా రూ.10,090 కోట్లు, స్త్రీ శక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకు రూ.వెయ్యి కోట్లకు పైగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు, దీపం-2 పథకం ద్వారా 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లకు రూ.2,684 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేశామని వెల్లడించారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించి ఇప్పటి వరకు 4 కోట్ల మందికి భోజనాలు అందించామని, త్వరలో గ్రామాల్లోనూ అన్నా క్యాంటీన్ల ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మాటలకే పరిమితమైన గత ప్రభుత్వాలకు భిన్నంగా, కూటమి ప్రభుత్వం చట్టం చేసి అమలు చేస్తుందని స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ ద్వారా ఒకే రోజు 15,941 ఉద్యోగాలు, పోలీసు శాఖలో 5,747 ఖాళీల భర్తీ చేశామని తెలిపారు. గత వైసీపీ పాలనలో మిగిలిపోయిన 84 లక్షల టన్నుల చెత్తను తొలగించేందుకు చర్యలు తీసుకున్నామని, రూ.1000 కోట్లతో రోడ్ల మరమ్మత్తులు, రూ.3వేల కోట్లతో నూతన రోడ్ల పనులు చేపట్టామని వివరించారు. పారిశ్రామిక రంగంలో 23 కొత్త పాలసీలు తీసుకొచ్చామని, ప్రతి జిల్లాకు ఒక పోర్టు వచ్చేలా ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. వైజాగ్‌లో జరిగిన సమ్మిట్‌లో రూ.13.21 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు. విదేశీ సంస్థలు ఏపీలో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నాయని పేర్కొన్నారు. ఆగమశాస్త్ర నియమాల మేరకు ఆలయాల్లో పూజలు జరుగుతున్నాయని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అపచారాలను సరిచేశామని చెప్పారు. దేవాదాయ శాఖలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. వేద విద్యను ప్రోత్సహిస్తున్నామ న్నారు. 491 పురాతన ఆలయాల్లో రూ.590 కోట్లతో పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఆలయాలను ఎకో టెంపుల్ టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. జిల్లాలో రేపటి నుంచి ఎవెన్యూ సదస్సుల ప్రక్రియ ప్రారంభమవుతుందని ,రెవెన్యూ సదస్సులను ప్రారంభించి ప్రభుత్వ రాజ్యముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలను అందించనున్నట్లు చెప్పారు. కృష్ణపట్నం పోర్టును తిరుపతి జిల్లాకు తరలించాలన్న గత ప్రభుత్వ నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం సరి చేసి, కృష్ణపట్నం పోర్టుతో పాటు వెంకటగిరి మూడు మండలాలు, గూడూరును నెల్లూరు జిల్లాలో కొనసాగించిందని చెప్పారు. ప్రజల ఆమోదం మేరకే జిల్లాల పునర్విభజన చేపట్టామని, నెల్లూరు జిల్లాకు ఎంతో మేలు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఆనం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబునాయుడు ప్రపంచ వ్యాప్తంగా స్టేట్స్‌మన్‌గా గుర్తింపు పొందారని, యనపై కేసీఆర్ విమర్శలు చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. జిల్లాకు పూర్వ వైభవం తీసుకువస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రాకతో రామరాజ్యం ఆరంభమైందని, ఎవరు అడ్డుకోలేరని మంత్రి ఆనం ధీమా వ్యక్తం చేశారు.

## నారాయణ వైద్య విద్యాసంస్థలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త -వైద్యం** నారాయణ వైద్య విద్యాసంస్థలలో నూతన సంవత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణ విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్, రాష్ట్ర మున్సిపల్ అండ్ అర్బన్ డెలవప్‌మెంట్ మంత్రి డాక్టర్ పి.నారాయణ విచ్చేశారు. ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ నారాయణ వైద్య విద్యా సంస్థలు 1999లో ప్రారంబించినప్పటి నుంచి ఇప్పటి వరకు సాధించిన పురోగతిని గురించి వివరించారు. నారాయణ వైద్య విద్యా సంస్థల ద్వారా ఉత్తమ వైద్యులను, నర్సులను దేశానికి అందివ్వాలని ఆయన కోరారు. దేశ వ్యాప్తంగా ఉన్న నారాయణ విద్యా సంస్థలలో సుమారు 70 వేల మందికి పైగా ఉద్యోగులు పని చేస్తున్నారని ఇది తనకు ఎంతో సంతోషానిస్తుందన్నారు. నారాయణ వైద్య విద్యా సంస్థలలో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను పని చేస్తున్న వారందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక అతిధిగా విచ్చేసిన పొంగూరు రమాదేవి మాట్లాడుతూ నారాయణ విద్యా సంస్థలలో పని చేసే ఉద్యోగులు అంకితభావంతో పని చేస్తున్నందునే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని రకాల సహకారాలను అందిస్తామన్నారు. అనంతరం అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ వైద్య విద్యా సంస్థల డీన్ డాక్టర్ పి.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నారాయణ మెడికల్ కళాశాలలో అవలంభిస్తున్న విద్యా ప్రమాణాలు, వసతులు, యూనివర్సిటీ స్థాయిలో సాధిస్తున్న ఫలితాల గురించి వివరించారు. ఇందుకు సహకరిస్తున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అలాగే సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నారాయణ వైద్య విద్యాసంస్థల కో ఆర్డినేటర్ డాక్టర్ బిజురవీంద్రన్ మాట్లాడుతూ యాజమాన్యం సహకారంతో త్వరలోనే క్యాన్సర్ హాస్పిటల్‌ను ప్రారంభిస్తామని, అలాగే రోబోటిక్ సర్జరీ సేవలను కూడా నెల్లూరు ప్రజలకు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతూ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి వాఖ్యాతగా నారాయణ మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఫ్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డీఎంకార్తీక్ వ్యవహారించారు. వైద్య విద్యా సంస్థలలోని అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది అతిధులను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు. నారాయణ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విశ్వకుమార్, నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ ప్రభావతి, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.హరీష్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనజకుమారి, ఫిజియోథెరపి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీకర్, ఏజీఎం ఏసీ శేఖర్‌రెడ్డి, వైద్యులు, నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అనాధ చిన్నారుల మధ్య నూతన సంవత్సర వేడుకలు చేసుకున్న కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 1, ప్రభాత వార్త** కల్లాకపటం తెలియని అనాథ చిన్నారుల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం సాయంత్రం నగరంలోని ఆర్‌కె నగర్‌లో గల జనహిత వాత్సల్య అనాథాశ్రమాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అనాథాశ్రమ పిల్లలతో కలసి కేక్ కట్ చేసి స్వయంగా వారికి తినిపించారు. తొలుత పిల్లలు శ్రావ్యంగా ఆలపించిన భగవద్గీత శ్లోకాలను, బాలికల కోలాట ప్రదర్శనను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు చిన్నారుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని, చిన్నపిల్లలతో గడపడం తనకెంతో ఇష్టమైన వ్యాపకమని అన్నారు. ఎటువంటి ప్రభుత్వ తోడ్పాటును ఆశించకుండా కేవలం దాతల సహకారంతో మూడు దశాబ్దాలకు పైగా అనాథాశ్రమాన్ని నిర్వహించటమే కాకుండా విలువలతో కూడిన విద్యా బోధన అందించడం గొప్ప విషయమన్నారు. కష్టసాధ్యమైన ఇటువంటి అనాథాశ్రమ, వృద్ధాశ్రమ కేంద్రాలను నిర్వహిస్తున్న జనహిత వాత్సల్య సంస్థ నిర్వాహకులకు తన అభినందనలు తెలియజేస్తూ, ఇటువంటి వ్యక్తులు, సంస్థలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు నిఘంటువులు, నోటు పుస్తకాలు, ఇతర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్తులందరూ బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాక్షించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామగ్రిని త్వరలో అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనహిత వాత్సల్య అనాథాశ్రమ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వి.సాంబశివరావు పాల్గొన్నారు.



## ఎనెల్ హాస్పిటల్‌లో నూతన సంవత్సర వేడుకలు



**నెల్లూరు, జవవరి 1, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు మాగుంట లేఅవుట్‌లోని ఎనెల్ హాస్పిటల్ నందు గురువారం నాడు నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా హాస్పిటల్ చైర్మన్ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ డాక్టరన్స, స్టాఫ్‌కు, ఇంత వరకు ఆదరించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డాక్టర్ నాగేంద్ర ప్రసాద్(ఎండీ) మాట్లాడుతూ మరో ఆరు నెలలో మరికొన్ని అదనపు మెడికల్ సర్వీసెస్ ప్రారంభించుతున్నామని తెలియజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా స్టాఫ్, డాక్టర్స్ ఫ్రోగ్రాంలో పాల్గొని విజయవంతం చేశారు.

## 2029లో అధికారంలోకి వస్తాం..

– వైసిపి నాయకులు నెల్లూరు శివప్రసాద్, అలపాకం సీనయ్య



**ముత్తుకూరు, జనవరి 1, ప్రభాతవార్త :** 2029లో ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డిని సర్వేపల్లి ఎమెల్యేగా కాకాణి గోవర్ధన్ రెడ్డిని గెలిపించేంత వరకు కృషి చేస్తామని వైసిపి నాయకులు నెల్లూరు శివ ప్రసాద్, పంటపాలెం సర్పంచ్ ఆల పాకం సీనయ్య అన్నారు. గురువారం మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి నివాసం వద్ద నూతన సంవత్సరం వేడుకలు వైసిపి నాయకులు, కార్యకర్తలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వల్ల ప్రజలు జరిగిందేమీలేదన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు తీస్తుందన్నారు. ప్రతి కార్యకర్త, నాయకులు కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా పార్టీకి అండగా ఉంటూ చురుగ్గా కార్యక్రమాల్లో పాల్గొంటున్న నాయకులకు, కార్యకర్తలకు కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోర్టు ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డిని కలిసిన టిడిపి మండల యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణ



**ముత్తుకూరు, జనవరి 1, ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్భంగా కృష్ణపట్నం పోర్టు ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డిని మండల టిడిపి యువత అధ్యక్షులు రాగాల శివకృష్ణతో పాటు కృష్ణపట్నం దేవాస్థానాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు విషయాలపై పోర్టు ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డితో చర్చించారు. వారి వెంట రాజేష్ ఉన్నారు.

## ఎమ్మెల్యే సోమిరెడ్డికి ఆంగ్ల సంవత్సరం శుభాకంక్షలు తెలిపిన ఆర్యవైశ్యులు



**పొదలకూరు, జనవరి 1, ప్రభాతవార్త :** పొదలకూరు మండలానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య వివిధ సంఘాల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపేందుకు గురువారం ఎమ్మెల్యే సోమిరెడ్డి నివాసానికి వెళ్లి శాలువాలు కప్పి సన్మానించి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసి డైరెక్టర్ పిన్నేల ప్రభాకర్, వాణిజ్య సంఘం అధ్యక్షులు గుట్టం మీరామదు, పొదలకూరు ఆర్యవైశ్యులకు కేటాయించిన నిధులు, హామీలు గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ పొదలకూరు ఆర్యవైశ్యులకు తాను ఎన్ని పనులైనా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, ఇప్పటికే అడిగిన పనులన్నీ వేగవంతంగా మంజూరు చేసానని, మీరు అంకిత భావంతో పని చేసి ఎన్ని పనులు కావాలో కోరుకోండి తాను చేసేందుకు సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు. ఇకపై ప్రతి మాసంలో ఒక రోజు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఆర్యవైశ్యులతో సమావేశమై ఆయా ప్రాంతాల సమస్యలు నూతనంగా చేపట్టాల్సిన పనులను గురించి ఆర్యవైశ్య నాయకులతో చర్చించి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలకైనా తక్షణమే నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రభుత్వానికి ఇంకా చాలా సమయం ఉందని నూతన సంవత్సరం అన్ని అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టి మాకు తెలియజేస్తే వెనువెంటనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్టుగా ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్య, ఎస్‌పిఎస్‌ఆర్ రూరల్ ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్ ఎమ్మెల్యే భరోసాకి హర్షం వ్యక్తం చేసారు. నూతన సంవత్సరం ఎన్నో పనులు మానుకుని తనను కలవడానికి భారీ సంఖ్యలో వచ్చిన పొదలకూరు ఆర్యవైశ్య నాయకులకు తమ హృదయ పూర్వక శుభాకంక్షలు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టూరు సుబ్రమణ్యం స్వామి, గుట్టం దొరసానయ్య, కొంజెటి శ్రీనివాసులు, పెసల వెంకటేశ్వర్లు, పెసల బ్రహ్మయ్య, తన్నీరు సురేష్, ఇతర ఆర్యవైశ్య వివిధ హోదా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**ఇందుకూరుపేట, జనవరి 1, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలానికి చెందిన యువ నాయకుడు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి జన్మదిన వేడుకలు నెల్లూరు నగరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రగతి చారిటబుల్ ట్రస్టు, వాత్సల్య చిన్న పిల్లల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పముంజల రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆశ్రమంలోని చిన్నారులు, వృద్దులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత అందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, అనంతరం చిన్నారులు, వృద్దుల సమక్షంలో కళ్యాణ్‌రెడ్డి బర్తడే కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ వాసులు ఆయనకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ నేటి కాలంలో పుట్టిన రోజు వేడుకలను కేవలం ఆర్భాటాలకే పరిమితం చేయకుండా, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మేలు చేయటం అభినందనీయమని కొనియాడారు. యువతకు ఆదర్శంగా నిలుస్తున్నదువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, స్థానికులు పాల్గొని కళ్యాణ్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నిడిముసలిలో షిర్డీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు



**ఇందుకూరుపేట, జనవరి 1, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలంలోని నిడిముసలి గ్రామంలో షిర్డీ సాయిబాబాకు సర్పంచ్ దువ్వూరు పావని రెడ్డి మధుసూదన్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో గురువారం యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం వెయ్యి మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కళ్యాణ్‌రెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని, రాబోవు రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టు కొరత




**లింగసముద్రం, జనవరి 1, ప్రభాతవార్త :** లింగసముద్రం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జూలై నెల నుంచి ఫార్మసిస్ట్ లేరు. కాబట్టి ఆరోగ్య కేంద్రం నందు ఉన్నటువంటి నర్సులకు అధిక భారం అవుతుంది. ఈ హాస్పిటల్ నందు రోజుకు 80 నుంచి 90 ఓపీల వరకు పేషెంట్లు వస్తూ ఉంటారు. గతంలో కందుకూరు నియోజకవర్గం నెల్లూరు జిల్లా ఉంది. ప్రస్తుతం నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో చేర్చారు. కాబట్టి ప్రకాశం జిల్లా వైద్యాధికారి చొరవతో ఫార్మసిస్ట్ ను భర్తీ చేస్తారని హాస్పిటల్ సిబ్బంది, మండల ప్రజలు ఆశిస్తున్నారు.

## రాష్ట్రంలో సిఎం చంద్రబాబు దూరదృష్టితో సుపరిపాలన




**చేజర్ల జనవరి 1 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పరిపాలన దూరదృష్టితో కూడిన విజన్ అని ఏపి స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరక్టర్ షేక్ షల్మాషిరిన్ చేజర్ల మండల టిడిపి అధ్యక్షులు షేక్ .సిరాజుద్దీన్ పేర్కొన్నారు. చేజర్ల లలో గురువారం నూతన సంవత్సర వేడుకల సందర్బంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పాలన సాగిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని తెలిపారు. అభివృద్ది సంక్షేమపథకాలు సమపాళ్లలో ప్రజలకు చేరువ అవుతున్నాయని పేర్కొన్నారు.రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ది పైపు నడిపిస్తున్నారని తెలిపారు. చేజర్ల మండలంలో కూడా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అనేక అభివృద్ది కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. అనంతరం రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గం సినీయర్‌నాయకులు తాళ్ళూరు గిరినాయుడుకి చేజర్ల మండలం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## గుండుపల్లి కి జరిగిన నష్ట నివారణ ను భర్తి చేయండి గ్రామస్తుల ఆందోళన



**సీతారామపురం జనవరి 1 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని గుండుపల్లి గ్రామం మీదుగా వెళ్ళిన 167బి జాతీయ రహదారి పనుల బాద్యలు గుండుపల్లి గ్రామానికి జరిగిన నష్ట నివారణ చర్యలను భర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గుండుపల్లి గ్రామస్తులు 167 బి రహదారిపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గుండుపల్లి గ్రామం మీదుగా జాతీయ రహదారి వెళ్ళి నిర్మాణ పనులు కూడా పూర్తి అయ్యాయని అయితే నిర్మాణ పనులు జరుగుతున్న సమయంలో గుండుపల్లి గ్రామంలోకి సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటికి ఏర్పాటు చేయకపోవడంతో గ్రామస్తులు గ్రామంలోకి రాకపోకలు జరపడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అదే విధంగా గుండుపల్లి గ్రామంలోని వీదులలో ప్రవహిస్తున్న మురుగునీటి కాలువపై జాతీయ రహదారి నిర్మాణ పనులు జరిపారని మురుగు కాలువను మళ్ళించి మరోక కాలువకు కలిపి మురుగునీటిని గ్రామం బయటకు వెళ్ళేలే చర్యలు చేపడతామని చెప్పి పంట పొలంలోకి మురుగునీరు వెళ్ళేలా కాలువను ఏర్పాటు చేశారని అందువల్ల మురుగునీరు పొలాలలోకి చేరడంతో పంటలు పండించేందుకు అనుకూలంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పొలాలోకి వెళ్ళేందుకు సశ్మానానికి వెళ్ళేందుకు సైతం దారిని కల్పించకుండా పట్టించుకోకపోవడం పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు గుండుపల్లి గ్రామ ప్రజల సమస్యలను పట్టించుకొని గుండుపల్లి గ్రామంలోకి సర్వీస్ రోడ్డు,మురుగునీటిని పంట పొలాలోకి కాకుండా బయటకు వెళ్ళేలా కాలువలను నిర్మించాలని అదే విధంగా పొలాలలోకి వెళ్ళేందుకు స్మశానానికి వెళ్ళేందుకు జాతీయ రహదారి నుండి దారిని కల్పించాలని గ్రామస్తులు రైతులు కోరుతున్నారు.

## సొసైటీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**వింజమూరు, జనవరి 1, ప్రభాతవార్త :** వింజమూరులోని సొసైటీ కార్యాలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వేడుకలు నిర్వహించారు. సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మండల రైతాంగానికి ప్రజానీకానికి అధికారులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో అందరూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో ఉండాలనిఆకాంక్షించారు. అదే విధంగా రైతాంగం కళ్ళనిండా వెలుగులు నింపేలా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలని సమృద్ధిగా పంటలు పండి ఆనంద ఉత్సాహాలతో వెలసిల్లాల కోరుకున్నారు. అనంతరం సిబ్బందితో కలిసి కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గరిమనపెంట సొసైటీ మాజీ చైర్మన్ యారవ కృష్ణయ్య, నాయకులు గంగిరెడ్డి, మణిరత్నం కొండపల్లి వెంకటేశ్వర్లు, గుండుబోయిన మాధవ, రవి, సొసైటీ సీఈఓ మొకల రమణయ్య, సిబ్బంది శ్రీనివాసులు, రాధిక, కార్యాలయపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్‌కు పితృవియోగం



**ఆత్మకూరు, జనవరి1, ప్రభాతవార్త:** ఆత్మకూరు ప్రాంతంలో సీనియర్ జర్నలిస్ట్, ఎపియుడబ్ల్యుజె మాజీ జిల్లా సంయుక్త కార్యదర్శి చిట్టెం శ్రీనివాసులు తండ్రి చిట్టెం సుబ్బయ్య (75) గురువారం మృతిచెందారు. ఆయన వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా విజయవాడ హాస్పెటల్లో చికిత్సకై తరలించారు. గురువారం ఆయన గుండెపోటుకు గురై మృతిచెందాడు. అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన మర్రిపాడు మండలం డిసిపల్లి లో శుక్రవారం ఉదయం నిర్వహించనున్నారు. శ్రీనివాసులు తండ్రి మృతి సమాచారం తెలియగానే వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు , ఈప్రాంత జర్నలిస్టులు సుబ్బయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాసులుకు వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. శోకంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## హాస్టల్‌లో సబ్‌కలెక్టర్ నూతన సంవత్సరవేడుకలు



**కందుకూరు జనవరి 1,ప్రభాతవార్త :** కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ ఐఎఎస్ గురువారం నూతన సంవత్సర వేడుకలను హాస్టల్ విద్యార్థులతో గడిపారు. పట్టణంలోని టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహిళా వసతి గృహంను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు .విద్యార్థులుతో కలిసి కొత్త సంవత్సరం సందర్భంగా కేకు కట్ చేయించారు.అదే విధంగా హాస్టల్‌లోని పడక గదులు బోజన వంటశాల మరియు మెడికల్ కిట్‌కి సంబంధిన సదుపాయాలు సంవృద్ధిగా కల్పన గురించి ఆరా తీశారు. విద్యార్థినిలకు అవసరమైన మౌళికవసతులు మెరుగుపరచాల్సిందిగా ఆయన నిర్వహకులుకు సూచించారు.

## ఉపాధ్యాయులకు బ్యాగులు పంపిణి చేసిన టిడిపినేత




**సీతారామపురం జనవరి 1 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని యూటిఎఫ్ శాఖకు చెందిన ఉపాధ్యాయులకు గురువారం గోనువారి పల్లికి చెందినటిడిపి యువనాయకుడు కుర్రా రత్తయ్యయాదవ్ సీతారామపురం మండల కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో లంచ్ బ్యాగులు అందించారు. ముందుగా నూతన సంవత్సర కేకును కట్ చేసి ఉపాధ్యాయులకు పంచిపెట్టి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ యడమ తిరపతయ్య మాట్లాడుతు సీతారామపురం మండలంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తు మంచి గుర్తింపు పొందిన కుర్రా రత్తయ్య యాదవ్‌కు మంచి భవిషత్తు ఉండాలని కోరుతున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ టిడిపి మండల కన్వీనర్ల కప్పా ప్రభాకర్‌రాజు, వెంగలశెట్టి వెంకటేశ్వర్లు,సొసైటీ అద్యక్షులు సోమన బోయిన రాజశేఖర్,మండల టిడిపి యూత్ అద్యక్షులు పసుపులేని వికాస్ బాబు, టీచర్లు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన ఎస్సై జంపని కుమార్



**దగదర్తి, జనవరి 1, ప్రభాతవార్త :** దగదర్తి గ్రామం నందు ఇమ్మానియేల్ మినిస్ట్రీస్ చర్చికి ప్రకాశం జిల్లా పామూరు టౌన్‌కి చెందిన నల్లగట్ల సుబ్బారాయుడు తన మూడు సంవత్సరాల కొడుకు అయిన అనోస్‌తో హాజరు కాగా, సుబ్బారాయుడు చర్చి నందు ప్రార్ధన చేసు కొనుచుండగా తన మూడు సంవత్సరాల కుమారుడు అనోస్ మధ్యాహ్నం సుమారు ఒంటి గంట ప్రాంతంలో చర్చి నుంచి బయటకు వచ్చి నడుచుకుంటూ సున్నబట్టి అడవిలోకి ఏడ్చుకుంటూ కరెంట్ ఆఫీసు దాటుకుని దగదర్తి అడవిలోకి వెళ్తూ ఉండగా, అంతట దగదర్తి మిక్స్ కాలనీకి చెందిన గ్రామస్తురాలు అయిన విజయనిర్మల చూసి దగదర్తి పోలీసు స్టేషన్ నందు సదరు బాబుని అప్పగించగా, అంతట ఎస్సై జంపాని కుమార్ తన సిబ్బందితో కలిసి దగదర్తి గ్రామం నందు సదరు అనోస్‌ని తీసుకొని విచారించుకుంటూ వెళ్తూ ఉండగా సదరు తప్పిపోయిన పిల్లవాడి తండ్రి ఇమ్మానియేల్ చర్చి వద్ద తన కుమారుని చూసి గుర్తించాడు. అంతట సదరు తప్పిపోయిన అబ్బాయిని తండ్రి సుబ్బారాయుడికి ఎస్సై జంపని కుమార్ అప్పగించారు. పిల్లవాడి తల్లిదండ్రులు మహిళకు, పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సోమిరెడ్డి కార్యాలయంలో నూతన సంవత్సర కోలాహాలం



**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త – వైద్యం** జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సందడిగా మారిన నెల్లూరు వేదాయపాలెం లోని కార్యాలయం. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో పాటు యువ నాయకులు సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి, శృతికి శుభాకాంక్షల వెల్లువ. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పేదలకు ఉపయోగపడేలా పుస్తకాలు, స్టేషనరీ, దుప్పట్లు తదితర సామాగ్రి అందించిన పలువురు వారిని ప్రత్యేకంగా అభినందించిన సోమిరెడ్డి. సోమిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులతో పాటు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా నాయకులు. నూతన సంవత్సరంలో అందరికి మంచి జరగాలని ఆకాంక్షించిన సోమిరెడ్డి. మొదట అల్లీపురం గ్రామ దేవత శ్రీ చెరుకూరమ్మ తల్లిని, ఎస్సీ కాలనీలో శ్రీ చెన్నకేశవస్వామిని, శ్రీ సాయి బాబాలతో పాటు దేవాదాయపాలెంలో శ్రీ విఘ్నేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి.

## భవిష్యత్ తరాల కోసమే సీపీఐ పోరాటం

– సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి



**నెల్లూరు అగ్రికల్చర్, జనవరి 1, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య, నెల్లూరు రూరల్ మండలంలోని మొగళ్లపాలెం గ్రామంలో పార్టీ నేతలు కార్యకర్తలతో కలిసి ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి మాట్లాడుతూ సీపీఐ పార్టీ వందేళ్ళ ప్రస్థానంలో అట్టడుగు వర్గాల ప్రజల్లో చైతన్యం నింపి వారి భవిష్యత్తు కోసం అనేక పోరాటాలు సాగించిందని గుర్తు చేశారు. కూడా గూడు నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా సాగించిన పోరాటాలలో పేద ప్రజలు అభ్యున్నతే లక్ష్య సాధనగా పార్టీ నేతలు, కార్యకర్తలంతా శ్రమించినవైనాన్ని వెల్లడించారు. అదే స్ఫూర్తితో జనవరి 18న ఖమ్మంలో జరిగే సీపీఐ శత జయంతి ఉత్సవాలకు నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి వేలాదిగా కార్యకర్తలు తరలి రావాలని, ఆ దిశగా మండల శాఖ సభ్యులంతా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పముజుల దశరథరామయ్య మాట్లాడుతూ మొగళ్ళపాలెం గ్రామంలో సీపీఐ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. వారంతా మన మధ్య లేకపోయినా వారి కృషి అభినందనీయమన్నారు. దివంగత నేతలు సాగించిన పోరాటం గొప్పదని, భూమి లేని నిరుపేదల కోసం ప్రభుత్వంతో రాజీలేని పోరాటం సాగించి ప్రతి కుటుంబానికి వ్యవసాయ భూమిని పంపిణీ చేసిన, వారందరికి పట్టాదారు పాసు పుస్తకాలు కూడా ఇప్పించడం జరిగిందని గుర్తు చేశారు. మొగళ్లపాలెం గ్రామంలో స్టేడియం కోసం సేకరించిన భూమికి పరిహారం సకాలంలో ఇవ్వకుండా ప్రభుత్వం జాప్యం చేస్తున్న తరుణంలో సీపీఐ పార్టీ పోరాడి పరిహారం మంజూరు చేయించిందని గుర్తు చేశారు. అదే విధంగా గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్నా పార్టీ దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రూరల్ మండల కార్యదర్శి అంకయ్య, సహాయ కార్యదర్శి ఆదినారాయణ, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పముజుల హరి, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే.రాజగోపాల్, సౌత్ మోపూరు గ్రామ ఉప సర్పంచ్ నరసయ్య, చేనేత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాంబాబు, దండు శేషయ్య, వెంకట రమణయ్య, పెంచలయ్య, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాబుకు సన్మానాలు



**ఉదయగిరి, జనవరి 1, ప్రభాతవార్త :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచల బాబు యాదవ్‌ను అభిమానులు ఘనంగా సత్కరించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా ఎక్కువగా ఉదయగిరి నియోజకవర్గం నుంచి ఎక్కువ మంది ఆయనను కలిశారు. శాలువాలు, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చెంచల బాబు యాదవ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మన దేశంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో మన రాష్ట్రం పూర్తి స్థాయి అభివృద్ధి జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఉదయగిరి ఉంచి చెన్నైకి సూపర్ లగ్జరీ బస్సు ప్రారంభం: డీఎం



**ఉదయగిరి, జవనరి 1, ప్రభాతవార్త :** ఉదయగిరి ఆర్టీసీ డిపో నుంచి చెన్నైకి సూపర్ లగ్జరీ సర్వీసును ప్రారంభిస్తున్నట్లు ఉదయగిరి డిపో మేనేజర్ ఈ.రమేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2వ తేదీ అనగా శుక్రవారం రాత్రి 21.30 గంటలకు ఉదయగిరి నుంచి బయలుదేరుతుందని, ఈ సర్వీసు నందిపాడు ఆత్మకూరు, బుచ్చి, నెల్లూరు, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట మీదుగా చెన్నైకి తెల్లవారుజామున నాలుగు గంటలకు చేరుతుందని అక్కడ ఉదయం 10.30గంటలకు బయలుదేరి 15 గంటల 30 నిమిషాలకు ఉదయగిరి చేరుకుంటుందని ఆయన తెలియజేశారు. ఉదయగిరి డిపో పరిధిలోని ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## యనమదల చర్చలో పేదలకు దుప్పట్లు చీరల పంపిణి



**చేజర్ల జనవరి 1 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని యనమదల గ్రామం చర్చిలో గురువారం పేదలకు దుప్పట్లు చీరలు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా చర్చి పాస్టర్ క్రాంతి కుమార్ చేతుల మీదుగా పేదలకు సహాయ సామగ్రిని అందజేశారు. అనంతరం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈసందర్భంగా క్రైస్తవ సోదరీమణులు,సోదరులు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకుంటు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మద్యహ్నం అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరీమణులు,సోదరలు పాల్గొని భక్తి శ్రద్ధలతో ప్రార్ధనలు చేశారు.

## సంగం తహసిల్దారు,ఎంపిడిఒ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర సంబరాలు




సంగం జనవరి 1 ప్రభాతవార్త మండలకేంద్రమైన సంగంలోని ఎంపిడిఒ కార్యాలయంలో నూతన సంవత్సర సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ షాలెట్‌ని పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. కేకును కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తహసిల్దారు కార్యాలయంలో తహసిల్దారు సోమ్లానాయక్‌ని ఘనంగా శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. విఆర్‌ఒలు,సిబ్బంది ఆయనకు శ్రీవెంకటేశ్వరస్వామి బొమ్మను బహుకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## టిడిపి జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్యను సన్మానించిన ఆర్యవైశ్య నేతలు



**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త** ఇటీవల టిడిపి జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యాక్షులుగా నియామకమైన ఎం.వి శేషయ్యను ఆయన స్వగృహంలో ఆర్యవైశ్య నేతలు ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో జిల్లాఆర్యవైశ్య మాజీఅద్యక్షులు తిరివీధి రాధాకృష్ణయ్య, దుగ్గిశెట్టి హరినాద్, తెల్లనాకుల ఆదినారాయణ, పాబోలు మల్లికార్జున బాబు, కారంశెట్టి ప్రసాద్, గాదంశెట్టి శ్రీనివాసులు, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ మాలేపాటి రవికుమార్ తదితరులున్నారు.

## జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో పోటెత్తిన భక్త జనసందోహం



**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి సన్నిధిలో నూతన సంవత్సరం 2026 జనవరి 1 పురస్కరించుకొని భక్తులు పోటెత్తారు. దేవస్ధానం చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి,దేవస్ధాన సహాయ కమీషనర్ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి పాలక మండలి సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పలువురు దాతలు భక్తులకు చిత్రాన్నం, చక్కెర పొంగలి, ప్రసాదం వితరణ చేశారు. రాత్రికి గంగా కామాక్షి సమేత శ్రీమల్లికార్జున స్వామి వార్ల నిత్య కళ్యాణం న్విహించారు. కీర్తి శేషులు జొన్నవాడ సుబ్బరామయ్య జ్ఞాపకార్ధం వారి కుమారులు కుటుంబసభ్యులు ఉభయకర్తలుగా వ్యవహారించారు. రాత్రికి పెద్ద వెండి నంది వాహనం పైన భక్తులకు స్వామి వారు దర్శన మిచ్చారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా హైదరాబాద్‌కి చెందిన దుష్యంత్‌రెడ్డి ,మేఘనారెడ్డి,దంపతులు వారి కుమారుడు సాకేత్‌రెడ్డి ఉభయకర్తలుగా వ్యహారించారు.

## గిరిజన బాలబాలికల విద్యాభివృద్ధికి మానవత్వ చైతన్య సమితి విశేష కృషి



**తోటపల్లి గూడూరు, జనవరి 1, ప్రభాతవార్త :** మండలంలోని కోడూరు పంచాయతీ పాత మత్స్యకార పాలెంకు చెందిన కొమారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో మానవత్వ చైతన్య సమితి గిరిజన బాలబాలికల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోంది. నాగరికతకు, చదువుకు దూరంగా ఉన్న గిరిజనులను దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదీన ఆరు గ్రామాలకు చెందిన పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రిని అందజేస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా పాతపాలెం, రవీంద్రపురం, సునామీ కాలనీ, నడిమి పాలెం, కోనేటి తోపు, నెల్లిమిట్ట కండ్రిగ కాలనీలకు చెందిన గిరిజన బాలబాలికలకు పుస్తకాలు, పెన్నులు, నోటు బుక్కులు తదితర విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొమారి శ్రీనివాసులు మాట్లాడుతూ, కమిటీగా ఏర్పడి గిరిజన పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్య ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తున్నామని, దీని ఫలితంగా ఆయా కాలనీల్లో గిరిజనుల్లో చైతన్యం పెరుగుతుండటం ఆనందంగా ఉందన్నారు. గిరిజనుల విద్యాభివృద్ధికి తమ వంతు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే ప్రతి సంవత్సరం ప్రత్యేక క్యాలెండర్‌ను రూపొందించి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మానవత్వ చైతన్య సమితిలో అధ్యక్షునిగా కొమారి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా పామంజి బాబు, సభ్యులుగా కంజి సుధాకర్, కంజి అంజయ్య, బుచ్చం గారి వేణు, మేకల పోలయ్య, ముక్కంటి శీను, కొమారి శ్రీకాంత్ తదితరులు చురుకుగా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యలపై చర్చించిన సౌత్ ఆములూరు నీటి సంఘం నాయకులు



**తోటపల్లి గూడూరు, జనవరి 1, ప్రభాతవార్త:** మండలంలోని సౌత్ ఆములూరు గ్రామానికి చెందిన నీటి సంఘం అధ్యక్షులు గుడ్లూరు గోపాల్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నేత చుక్కపల్లి మల్లికార్జున్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకుల బృందం గురువారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని సాగునీటి సమస్యలు, కాలువల మరమ్మతులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రానున్న సాగు కాలానికి నీటి సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. నీటి సంఘాల బలోపేతం, రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటామని, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో టిడిపి మండల, గ్రామ స్థాయి నాయకులు, మోహన్ చౌదరి.టి బాబు.ఆనంద్, యస్ కే మాలిక్, కార్యకర్తలు పాల్గొని స్థానిక అభివృద్ధిపై సానుకూల చర్చ జరిపారు. కొత్త సంవత్సరంలో గ్రామాభివృద్ధి మరింత వేగవంతం కావాలనే ఆకాంక్షను నాయకులు వ్యక్తం చేశారు.

## మా శిలామణి వైద్యశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**వింజమూరు, జనవరి 1, ప్రభాతవార్త :** వింజమూరులోని మా శిలామణి చిన్న పిల్లల వైద్యశాల నందు గురువారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారి మాశిలామణి సందర్భంగా మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గడిచిన సంవత్సరంలో చేసిన లోటుపాట్లను ప్రస్తుత సంవత్సరం అన్నింటిని అధిగమించి విజయపథాన పయనించాలన్నారు. అందరూ ఆయురారోగ్యాలతో ఐశ్వర్యంతో పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పట్టణంలోని రాజకీయ నేతలు ఉపాధ్యాయ సంఘాలు ఆయనను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన సంవత్స కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు ఉపాధ్యాయులు వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్ నిర్మల డాక్టర్ ప్రశాంత్, ఎస్.హెప్సిబా, మల్లిఖార్జున, ప్రేమలీల, శాలిని, కీర్తి, శాంతి, సుజిత్, తిరుమలేషు తదితరులు ఉన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**వింజమూరు, జనవరి 1, ప్రభాతవార్త :** వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గురువాం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావు, ఇన్‌ఛార్జి ఎంపీపీ ఆనంగి రమణయ్య, జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేక్‌లను కట్ చేసి సిబ్బందికి పంచిపెట్టారు. ఈ నూతన సంవత్సరంలో మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. అనంతరం ఇన్‌ఛార్జి ఎంపీపీ ఆనంగి రమణయ్య, జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డిను ఎంపీడీవోను తెలుగుదేశం మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డికి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కావలి బ్యాంక్‌ఆఫ్ ఇండియా జనతాపేట బ్రాంచ్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్.ప్రియాంక, అసిస్టెట్ మేనేజర్లు ఎ.వేమరాజు, ఎం .అశోక్‌రెడ్డి, బ్యాంకు సిబ్బంది కలిపి గురువారం స్థానిక తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవాసంస్థ కార్యాల యంలో చదువు కుంటున్న పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులు మేనేజర్ ప్రియాంకను సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ప్రియాంక, అసిస్టెంట్ మేనేజర్ వేమరాజులు మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పిల్లలు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర పాల్గొన్నారు.

## ఇన్ఫాంట్ జీసెస్ పాఠశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**వింజమూరు, జనవరి 1,ప్రభాతవార్త :** వింజమూరులోని చెర్లో తోట నందు గల ఇన్ఫాంట్ జీసెస్ ఇంగ్లీషన మీడియం ఉన్నత పాఠశాలలో నూ తన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎస్.ఐజాక్ ప్రధానో పాధ్యా యులు బసవా చారి విద్యార్ధినీ, విద్యార్థులకు వివిధ రకాల ఆటలు పోటీలను నిర్వహించారు. విజయా తులైన విద్యార్థులను అభినందించారు. తరగతికి ఆ తరగతి వారు నూతన సంవత్సర కేక్‌లను తెప్పించుకుని కట్ చేసి ఆ తరగతి విద్యార్థులు పంచుకున్నారు. ఆనంద ఉత్సాహాలతో కేరింతలు కొడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అలాగే పాఠశాల యాజమాన్యం కేక్ కట్ చేసి ఉపాధ్యాయ బృందానికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎస్ ఐజాక్ ప్రధానోపాధ్యాయులు బసావా చారి ఇతర ఉపాధ్యాయ సిబ్బంది మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యార్థులు చక్కని ప్రవర్తన కలిగి ఉత్తమంగా ఉండాలని తెలిపారు. అదే విధంగా విద్యార్థులందరూ చక్కగా చదివి సంవత్సరాంత పరీక్షలలో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. అదే విధంగా సంకల్పం బలంగా ఉండి అందుకు తగిన విధంగా కృషి చేసినట్లయితే విజయం మీ సొంతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సుప్రజ, నాగలక్ష్మీ, షామా ఇతర ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర సంబరాలు

**బిట్రగుంట జనవరి 1 ప్రభాతవార్త :**బోగోలు మండలంలో గురువారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలో బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత నూతన సంవత్సరానికి బాణాసంచా పేలుస్తూ స్వాగతం పలికారు. ప్రార్థన మందిరాల్లో అర్ధరాత్రి దాటిన తర్వాత ప్రత్యేక ప్రార్థనలు, ఆలయాల్లో పూజలు నిర్వహించారు. కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా గురువారం భక్తులతో కటకటలాడింది. పలు పార్టీ కార్యాలయాల్లో కూడా ఈ వేడుకలు నిర్వహించారు

## ప్రకాశం కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే



**కందుకూరు జనవరి 1,ప్రభాతవార్త :** కందుకూరు డివిజన్ ప్రకాశం జిల్లాలో కలిసిన నేపద్యంలో గురువారం స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.పరస్పరం నూతన సంవత్సం శుబాకాంక్షలు తెలుపు కున్నారు.కలెక్టర్‌ను కలిసి శాలువాతో సత్కరించారు. కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎస్‌టియు డైరీని ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖధికారులు



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఆర్. బాలాజీరావు, ఎస్‌టియు పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా డైరీ, క్యాలెండర్, వాల్‌స్టిక్కర్‌ను గురువారం నూతన సంవత్సరం సందర్భంగా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అద్యక్షులు ఎం.సుదర్శనం, ప్రధాన కార్యదర్శి కె.నరసింహం, ఆర్థిక కార్యదర్శి సుమన్, గౌరవాధ్యక్షులుజి.రాజ మనోహర్ నాయకులు శ్రీనివాసులు, రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ ఏ.రాజ, ఉపాధ్యక్షులు రవి, కావలి మండల అధ్యక్షులు సురేష్, కార్యదర్శి ఏ.రామారావు, అసోసియేట్ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు వీరాస్వామి, సిహెచ్ వెంకటరత్నం, కస్తూరయ్య, లక్ష్మయ్య రామయ్య, వెంకటసుబ్బయ్య, జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారులను సత్కరించిన మునీర్‌జాన్



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్భంగా వైఎస్ఆర్ టిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.మునీర్‌జాన్ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ కార్యాలయం నందు గురువారం మండల విద్యాశాఖ అదికారులు బండి గోవిందయ్య, సిహెచ్, వెంకట సుబ్బయ్యలను దుశ్శాలవాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం వైఎస్ఆర్ టిపి వార్షిక క్యాలెండర్, వాల్‌స్టిక్కర్‌లను ఆవిష్కరించడమైనది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టిపి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

## కావలి ఎమ్మెల్యే ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, కావలి పది నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం గురువారం టిడిపి కావలి 19వ వార్డు ఇన్‌చార్జ్, నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పారీట ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏగూరి చంద్రశేఖర్ ఆద్వర్యంలో వార్డులోని చర్చిలకు నూతన సంవత్సర కేకును అందజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని చర్చిల్లో ప్రత్యేక ప్రార్తనలు నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణ అభివృద్ధి మరింత వేగవంతం కావాలని నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆనందాన్ని శుభఫలితాలను తీసుకురావాలని కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ఏగూరి జగన్, చర్చి పాస్టర్లు, 19వ వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాధ పిలలకు బెస్ట్ వాకర్స్ చేయూత



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త :** బెస్ట్ వాకర్స్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా గురువారం జేమ్స్ చిల్డ్రన్స్ హోమ్‌లో అనాధ పిల్లలకు ఐదు ఫ్రేమ్ మంచాలు, పది దుప్పట్లు, పదివేల రుపాయలు విలువగలవి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బెస్ట్ వర్కర్స్‌కు జేమ్స్ చిల్డ్రన్స్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బెస్ట్ వాకర్స్ అధ్యఉలు టీవీ.శేషయ్య, సెక్రటరీ మంద వెంకటేశ్వర్లు, ట్రెజరర్ హెడ్‌కానిస్టేబుల్ బత్తిని శ్రీనివాసరావు, సభ్యులు వెంకయ్య, భాస్కర్‌నాయుడు, క్లాత్‌శీను, హోం నిర్వాహకుడైన మార్క్ మొదలగు వారు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంటు విజేతలకు బహుమతులు ప్రధానం



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త :** విక్రమ సింహపురి యూనివర్శిటి కాలేజ్ కావలి నందు విఎస్‌యు కావలి జోన్ క్రికెట్ ఫైనల్స్‌లో విజేతలుకు గురువారం బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొపెసర్ చిలమూరి శ్రీనివాసరావు, జవహార్‌భారతి ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం నాయుడు, వన్‌టౌన్ ఎస్ఐ జమాల్‌వల్లి, గోర్నమెంటు అబ్జర్వర్ డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి, సీనియర్ క్రీడాకారుడు లక్ష్మి నారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ చేవూరు మణికంఠ, క్రీడాకారుల అందరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేసి పరిచయం చేసుకోవడం జరిగింది. ప్రిన్సిపాల్ టాస్ వేయగా కావలి జవహార్‌భారతి కళాశాల జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 15ఓవర్లకి 125పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విక్రమసింహపురి యూనివర్శిటీ కాలేజీ 14ఓవర్లలో 128పరులు చేసి మూడు వికెట్లు తేడాతో విక్రమసింహపురి కళాశాల కావలి జట్టు కావలి క్రికెట్ జన్ చాంపియన్‌గా నిలవడం జరిగింది.

## ఎస్సై కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు



**కొడవలూరు,జనవరి1 ప్రభాతవార్త:** స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కోటిరెడ్డిని నూతన సంవత్సరం సందర్భంగా కొడవలూరు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు కోవూరు వెంకీ, నీటి సంఘ డైరెక్టర్ నక్క రమణయ్య, నల్లవుల సు ధాకర్ యాదవ్, అంబాటి విజయ్ కుమార్, ఒట్టూరు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆలయంలో పూజలు



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలంగి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శ్రీనివాసులు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పెద్ది ప్రభావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు మారుతీ నాగార్జున-సత్యవతి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరులోని మండల పరిషత్ అధ్యక్షుల కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి కేక్ కట్ చేసి ఉద్యోగస్తులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు, కార్యాలయ పర్యవేక్షకులు ఉషారాణి, డిప్యూటీ ఎంపీడీవో సురేష్, జూనియర్ అసిస్టెంట్ రాధ, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, సలీమ్, వెంకటేశ్వర్లు, హేమలత, నాయబ్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## వసతి గృహంలో న్యూఇయర్ వేడుకలు



**కోవూరు,జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ సముదాయంలో గురువారం నూతన సంవత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్‌డబ్ల్యూవో తిరుపతయ్య విద్యార్థుల చేత కేక్ కట్ చేయించి వారికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సంవత్సరంలో ప్రతి విద్యార్థి బాగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారులు జి. రాంబాబు, ఆర్. పద్మమ్మ, సీహెచ్ మేరీ సుప్రజ, జ్యోతిరాణి, సుభాషిణి, నాగలక్ష్మి, ఏ. రవికుమార్, కార్యాలయ పర్యవేక్షకులు దయాకర్‌లు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానంలో గురువారంనూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రాత:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శ్రీనివాసులు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కురుగోండ్లకు చెన్ను నూతన సంవత్సర శుబాకాంక్షలు



**రాపూరు,జనవరి01ప్రభాతవార్త :** వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణకు రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి గురువారం కలుసుకోని నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఎమ్మెల్యే కార్యలయంలో ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణను కలసుకోని ఆయనకు శాలువా కప్పి పూల బోకెను ఆందజేసి కోత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు రాపూరు క్లస్టర్ ఇన్‌చార్జ్ నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, చిలకా ప్రసాద్ రెడ్డి, చరణ్ రెడ్డి, మూరంరెడ్డి వినయ్ రెడ్డి, మండల ఉపాధ్యాక్షుడు మధు నాయుడు తదితరులున్నారు.

## చెన్ను సోదరులను కలసిన మండల టిడిపి నాయకులు



**రాపూరు,జనవరి01ప్రభాతవార్త :** ఆంగ్ల సంవత్సర నూతన సంవత్సరాన పలువురు తెలుగుదేశం పార్టీ నాయ ుకులు, కార్యకర్తలు, అధికారులు చెన్ను సోదరులైన పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, మండల పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డిలను తానంచర్ల గ్రామంలోని చెన్ను గార్డెన్స్‌లో కలుసుకోని వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. ఉదయం నుండే పెద్ద ఎత్తున మండలంలోని అన్ని గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, చెన్ను అభిమానులు చెన్ను గార్డెన్స్‌కు చేరుకోని చెన్ను సోదరులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు కూడా చెన్ను సోదరులను కలుసుకోని నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు.

## కోడిపందెల స్థావరాలపై దాడులు ఎస్సై నరేష్



**విడవలూరు,జనవరి1 ప్రభాతవార్త :** మండలంలోని రామచంద్రపురం గ్రామ పరిధిలో జరుగుతున్న కోడిపందెల స్థావరాలపై స్థానిక ఎస్ఐ పి.నరేష్ వారి సిబ్బందితో కలసి దాడులు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద రెండు కోళ్లు, ఆరువేల రెండు వందల రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. జరుగునున్న సంక్రాంతి పండుగలలో ఎవరైనా కోడి పందెలు, పేకాట స్థావరాలు ఏర్పాటు, నిర్వహించినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేడు రామతీర్థం కు ఎమ్మెల్యే రాక



**విడవలూరు, జనవరి 1 ప్రభాతవార్త :** మండలంలోని రామతీర్థం పంచాయతీ ఎస్టీ కాలనీ లో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన వి పి ఆర్ అమృత ధారా వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం, రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రానున్నట్లు మండల టిడిపి నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

## వరిణి రెవెన్యూ పరిధిలో రీ సర్వే తహశీల్దార్ చంద్రశేఖర్




**విడవలూరు,జనవరి 1 ప్రభాతవార్త :** మండలంలోని వరిణి గ్రామ రెవెన్యూ పరిధిలో రీ సర్వే నిర్వహించడం జరుగును భూమిలో , విస్తరణం తప్పిదాలు ఉంటే రైతులు అధికారులకు సహకరించి సరి చేసుకోవాలని స్థానిక తహశీల్దార్ కె. చంద్రశేఖర్ పేర్కొన్నారు.మండలంలో ఇటీవల రీ సర్వే జరిగిన గ్రామాల రైతులకు సంబంధించి 4223 రాజముద్ర పాస్ పుస్తకాలు తహశీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నవి వాటిని మొదటిగా పార్లపల్లి, దంపూరు గ్రామాలలో రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి రైతు గ్రామ సభకు హాజరై రాజముద్ర పాస్ పుస్తకాలు పొందాలని కోరారు.

## మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరు మండలం గురువారం నూతన సంవత్సర సందర్భంగా అన్ని ప్రాంతాల్లో వేడుకల్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రధాన చర్చిలు, విద్యుత్తు దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. కోవూరులోని ప్రధాన చర్చి అయిన శారాబిలాక్ సెంటినరీ మెమోరియల్ చర్చిలో సంఘకాపరి చర్చి పాస్టర్ డి. రాజేష్, ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఒక్కరు సన్మార్గంలో పయనించి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా మండలంలోని పలు చర్చిల్లో పేదలకు కానుకల్ని అందచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు కార్యక్రమాలు అందర్నీ అలరింపచేశాయి. చైర్మన్ రత్నానందరావు , కార్యదర్శి మోహన్ , కోశాధికారి కుమార్, చర్చి సభ్యులు ఉన్నారు.

## వైభవంగా పూలంగి సేవ



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరులోని లక్ష్మీనగర్‌లో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఆలయంలో ప్రధాన రిత్వికులు అప్పలాచార్యులు.ఆధ్వర్యంలో ప్రాత:కాలమునే అభిషేక పూజలను సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు.ఉభయకర్తలు పి చంద్రశేఖర్ అన్నపూర్ణ దంపతులు పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తహశీల్దార్ స్వప్నను కలిసిన రెవెన్యూ సిబ్బంది



**ముత్తుకూరు, జనవరి 1, ప్రభాతవార్త** నూతన సంవత్సరం పురస్కరించుకుని తహశీల్దార్ స్వప్న స్వగృహంలో రెవెన్యూ అధికారులు డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, రీ సర్వే డిటి జహీర్, ఆర్ఐ సుధీర్ ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చాలు అందజేసారు. తహశీల్దార్ స్వప్నను కలిసిన వారిలో మండల సర్వేయర్ భాషా సీనియర్ అసిస్టెంట్ చైతన్య, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మి, విఆర్‌ఓలు ఉమ, స్పందన, పోలయ్య, భక్తవత్సల రెడ్డి, నారాయణ, రమణయ్య, పవన్, తేజ, అజయ్, శ్రీనివాసులు, ప్రకాశం, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## అట్టహాసంగా యర్రంరెడ్డి ఇంట నూతన సంవత్సర సంబరాలు
## 70 కేజీలు కేకున్ కట్ చేయించిన అభిమానులు




**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలో పెన్నాడెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డిని కూటమి నాయకులు, అభిమానులు గజమాలలతో సన్మానించి, 70 కేజిల కేకున్ కట్ చేయించారు. అలాగే బుచ్చిరెడ్డిపాళెం రూరల్ బ్యాంకు నాయకులు ఏటూరు శివ రామకృష్ణారెడ్డి, నెల్లూరు జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్య, బుచ్చిటౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు,నీటి సంఘం అద్యక్షులు బత్తల హరికృష్ణా, ఉపాధ్యాక్షులు రమణారెడ్డి ఆయనకు పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. రేబాల యూత్ నాయకులు 70 కేజిల కేకున్ కట్ చేయిం చారు గజమాలలు వేశారు,అలాగే బుచ్చిరెడ్డిపాళెం యర్రంరెడ్డి అభిమానులు గజమాలలతో ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ప్రత్యేకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో రానున్న స్ధానిక సంస్ధల ఎన్నికలలో కూటమి నాయకులందరు కష్టపడి పనిచేసి మంచి మెజార్టీ తీసుకొని వచ్చి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి బహుమతి ఇవ్వాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. సుమారు మండలం మొత్తం 1500 మంది నాయకులు,కార్యకర్త లు,అభిమా నులు పెద్దఎత్తున తరలి వచ్చారు. కొసమెరుపు ఏమిటంటే త్వరలో రానున్న స్ధానిక సంస్ధల నేపద్యంలో యర్రంరెడ్డికి మండల పగ్గాలు ఇస్తారని కూటమి నాయకులు చర్చించుకోంటున్నారు. అనేక ఎలక్షన్లలో ఎంతో అనుభవం ఉండి అపర చాణిక్యుడి లాగా వ్యవహారిం చిన యర్రంరెడ్డికి ఇస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, నీటి సంఘం ఉపాధ్యాక్షులు రమణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జి వింజం రామానాయుడు , చిలకా బాలకుమార్, ఫయాజ్, బిజెపి నాయకులు రామిశెట్టి మోహన్‌బాబు,రామిశెట్టి కళ్యాణ్,కాసా శ్రీనివాసులు,మాచవరం శ్రీని వాసులు, బిజెపి రూరల్ అద్యక్షులు మనోహర్‌రెడ్డి, దామరమడుగు నాయ కులు మహేష్, తమ్మిరెడ్డి మల్లికార్జున, ఆర్యవైశ్య నాయకులు తెల్లనాకుల ఆదినారాయణ, రామ చంద్రాపురం కూటమి నాయకులు సునీల్,సురేంద్ర,కోటయ్య, బుచ్చి మైనార్టీనాయకులు పఠాన్ మహబూ భాషా, షేక్ షబ్బీర్ , షేక్.ఫర్వీనా, కౌన్సిలర్ రహమత్‌బాషా, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, చెంబేటి ప్రసాద్, జొన్న వాడ నాయకులు ఉమయ్యస్వామి, పురిణి హరినాద్,వెంకట్రామయ్య,సుధాకర్, దుగ్గిశెట్టి హరినాద్, శ్రీకాంత్‌రెడ్డి, అడ్వకేట్ శ్యామ్, సొల్లేటి ప్రబాకర్, బండారు వేణు, కారంశెట్టి ప్రసాద్, గాదంశెట్టి శ్రీని వాసులు, పెద్దఎత్తున నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు

## శివ ముక్కోటి సందర్భంగా గోమతి చక్రాలతో ప్రత్యేక పూజలు




**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో శుక్ర వారం శివ ముక్కోటి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రాత:కాలమునే స్వామివారికి ఆరుద్ర నక్షత్ర పర్వ దినం సందర్భంగా అభిషేక పూజలను నిర్వ హిం చడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య తెలిపారు. ఈ పర్వదినం సందర్బంగా మహాశివుని నేత్రములైన 11 వేల గోమతి చక్రాలతో ప్రత్యేక పూజలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. అనంతరం స్వామి వారి ద్వార దర్శన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## డాక్టర్ నాయుడుని సత్కరించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు



**కావలి, జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్బంగా స్ధానిక స్వచ్ఛంద సంస్ధల గౌరవ అధ్యక్షులు ఎస్‌కె.ఖాద ర్‌బా షా ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛంద సంస్ధల నిర్వాహకులు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడుని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్‌చేసి దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సంద ర్భంగా వక్తలు మాట్లాడుతూ డాక్టర్ ప్రభాకర్‌నాయుడు ఇటీవ లకాలంలో అనారోగ్యంత హైదరాబాద్‌లో చికిత్సలు పొంది విశ్రాంతి తీసుకొని కావలికి వచ్చి తిరిగి వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. మాజీ మున్సిపల్ ఛైర్మెన్‌గా ఉన్న కాలంలో కావలికి ఎన్నో సేవలు అందించారని తెలిపారు. ఆయన ఇప్పటి వరకు దాదాపు వివిధ రకాల ఆపరేషన్‌లు లక్షకుపైగా చేశారన్నారు. ఉచిత మెగా వైద్యశిబిరాలు 134కు పైగా నిర్వహించారన్నారు. ఆయురారోగ్యాలతో మరింత పేద ప్రజలకు వైద్యసేవలు అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛందసంస్థల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్యను సన్మానించిన డాక్యుమెంటరీ రైటర్లు



**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త** టిడిపి జిల్లా పార్లమెంటరీ ఉపా ధ్యాక్షులు మొగళ్లూరు వెంకటశేష య్యను బుచ్చిరెడ్డిపాళెం డాక్యు మెంటరీ రైటర్లు ఘనంగా సన్మా నించారు. నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సం దర్భంగా ఆయన చేత కేకున్ కట్ చేయించారు. ఈకార్యక్రమంలో డాక్యుమెంటరీ రైటర్లు కోలాటపు గురు ప్రసాద్, కలుతోటి అనీల్‌కుమార్, బెల్లంకొండ రాజా, షేక్ .చాన్‌బాషా, పాబోలు మల్లికార్జునబాబు, పడిదం వెంకట సురేష్‌బాబు, చిలకా వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## రైతులకు రాజముద్ర పాస్ పుస్తకాలు పంపిణీ



**కొడవలూరు, జనవరి1 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రైతులకు రాజముద్రతో పాస్ పుస్తకాలు విడుదల చేయడం జరిగిందని వాటిని జిల్లా అధికారులు ఆదేశాల మేరకు రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు.మండలంలోని 2 రెండవ తేదీ నుండి 9వ తేదీ వరకు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరుగును. మొదటిగా నార్త్ రాజుపాలెం సచివాలయం, గొట్లపాలెం సాయిబాబా ఆలయ ప్రాంగణంలో గ్రామ సభ కార్యక్రమం ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులు రైతులకు నూతన పాస్ పుస్తకాలు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.16 రెవెన్యూ గ్రామాలకు సంబంధించి గాను 2 గ్రామాలకు పాస్ పుస్తకాలు రాలేదు. మొత్తం 6139 పాస్ పుస్తకాలు వచ్చినవి వాటిని షెడ్యూల్ ప్రకారం అన్ని గ్రామాల్లో ఇవ్వడం జరుగుతుంది రైతులు వినియోగించుకోవాలని కోరారు.

## కిక్కిరిసిన నుడా చైర్మన్ కోటంరెడ్డి నివాసం, వెలువెత్తిన శుభాకాంక్షలు



**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త -వైద్యం** గజమాలలు.. యువత కేరింతలు.. పెద్ద ఎత్తున స్లొగన్స్ తో నగరంలోని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి నివాసం సందడిగా మారింది. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ నుంచి పెద్ద ఎత్తున టిడిపి నేతలు అబి. మా నులు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నివాసానికి చేరుకొన్నారు. గజమాలలతో ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. క్రేన్ తో కోటంరెడ్డికి గజమాలలు వేశారు. నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు రావడంతో కోటంరెడ్డి నివాసం సందడిగా మారింది. కిక్కిరిసిపోయింది. కోటంరెడ్డి నివాసం నినాదాలతో మారుమోగింది. ఆయన్ని కలిసేందుకు వచ్చిన వందల మంది యువత నేతలతో కోటంరెడ్డి ఆప్యాయంగా మాట్లాడారు. పేరుపేరునా పలకరించారు. తనపై ఇంతటి అభిమానం చూపిస్తున్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటాను అని కోటంరెడ్డి వెల్లడించారు. కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు పెద్ద ఎత్తున అభిమానులు అనుచరులు టిడిపి నేతలు రావడం సంతోషంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. భారీగా అభిమానులు రావడంతో ఆయన నివాసముండే వీధి అంతా బాణా సంచాలతో మారుమోగింది. శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.. ఈ సమయంలో ఆయన నివాసం నినాదాలతో దద్దరిల్లింది.. కోటంరెడ్డి తో ఫో టోలు దిగేందుకు సెల్ఫీలు తీసుకునేందుకు యువత పెద్ద ఎత్తున ఆసక్తి చూపారు. ఉదయం నుంచి సా యంత్రం దాకా ఆయన నివాసం కిక్కిరిసిపోయింది. కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలతోపాటు జిల్లా ప్రజలు సంతోషంగా ఉండాలని.. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని కోటంరెడ్డి అన్నారు..

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణికి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు



**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త -వైద్యం** వైద్య ఆరోగ్య రంగంలో బాధ్యతాయుతమైన సేవలందిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ వి.సు జాతను గురువారం నెల్లూరులోని ఆమె చాం బర్‌లో ఆ శాఖ డెమో కే.కనకరత్నం ఆధ్వ ర్యంలో వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు, సి బ్బంది మర్యాదపూర్వకంగా కలిసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజ శారు. సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశా ఖాధికారిణి వి.సుజాత మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన ఆంధ్ర ప్రదేశ్ వైపు మనమంతా కలిసి ముందుకు సాగాలని ఉద్యోగులు, సిబ్బందికి పిలుపునిచ్చారు. నివారణే ఉత్తమ వైద్యం స్ఫూతంతో పోషకాహారం తీసుకుంటూ పరిశుభ్రతను పాటించి వ్యాయామం అలవాటు చేసు కుంటే జిల్లా ప్రజలంతా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చని ఈ సందర్భంగా ఆమె పునరు ద్ఘాటించారు. జిల్లాలోని ప్రజానీకం ఆరోగ్యంగా ఆనందంగా సుఖ సంతోషాలతో జీవించాలని హృదయ పూర్వకంగా కోరుకుంటున్నానని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణలో నిరంతరం శ్రమిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది, ఫీల్డ్ వర్కర్లు అందరికి నూతన సంవత్సరం సంద ర్భంగా తమ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో మరింత మెరుగైన సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## దేవాదాయశాఖ మంత్రి ఆనంను సన్మానించిన టిడిపి నేతలు



**సంగం జనవరి 1 ప్రభాతవార్త** నూతన సంవ త్సరం పురస్కరించుకొని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని సంగం మండలం వెం గారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, పగడాల రఘురామయ్య, మానికల కృష్ణమూర్తి,హరిరెడ్డి, జనార్దన్‌రెడ్డి పొనగా హజరత్‌రెడ్డి పలువురు కలిసి శాలువాలు కప్పి మంత్రికి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మను కూడా కలిసి సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి పూల బొక్కే ఇచ్చి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు.

## శ్రీరాఘవేంద్ర స్వామి పల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే




**కావలి, జనవరి 1 ప్రభాతవార్త :** కర్నూల్‌జిలాల మంత్రాలయంలోని ప్రముఖ అధ్యాత్మిక క్షేత్రమైన శ్రీ రాఘవేంద్ర స్వామి దేవస్తానంలో గురువారం ఘ నంగా నిర్వహించిన పవిత్ర పల్లకి సేవా కార్యక్ర మంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొ న్నారు. స్వామివారి పల్లకిని ఎమ్మెల్యే భక్తులతో కలసి మోసే సేవలో పాల్గొని స్వామి కృపకు పాత్రు లు అయ్యారు. అనంతరం శ్రీరాఘవేంద్రస్వా మిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే స్వామివారి సన్నిదిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి కావలి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామివారి కృప ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ దర్శనం తనకు ఎంతో అనుభూతి, ఆత్మసంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. నూతన సంవత్సరంలో స్వామివారిని దర్శనం సేవలో పాల్గొనడం శుభసూచకమని పేర్కొన్నారు.

## తహశీల్దార్ కు నూతన,ఘన సన్మాన వేడుకలు



**కొడవలూరు, జనవరి1 ప్రభాతవార్త:** కొడవలూరు తహశీల్దార్ కార్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా మండల, గ్రామ రెవెన్యూ అది కారులు జరుపుకున్నారు. అందులో భాగంగా తహ శీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డిని రెవెన్యూ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అంద జేసి సాలువాలతో సత్కరించి ఘన సన్మానం చేశా రు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి, ఆర్ ఐ హైమావతి, ఏఎస్‌ఓ గాయత్రి, సీనియర్ జూనియర్ అసిస్టెంట్లు మస్తాన్ బాబు, అశ్విన్, ప్రసన్న, వీఆర్వోలు శ్రీనివాసులు, సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, యు.సురేష్, షేక్ బాబు, రమేష్, షరీఫ్, దేశన్న, ప్రసాద్, ప్రియదర్శిని, సుబ్రహ్మణ్యం, మురళి, సురేష్, ఏడుకొండలు, వీఆర్‌ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరులోని వైసీపీ కార్యాలయంలో గురువారం నూతన సంవ త్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు అనూ ప్‌రె డ్డిని వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్య కర్తలు శాలువా, పూలబొకేతో సత్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకు న్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, పార్టీ నాయ కులు ప్రసాద్, ఆదిపరెడ్డి, సీనియర్ న్యాయవాది చెంచురెడ్డి, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో ఘనంగా వేడుకలు



**కోవూరు, జనవరి 1 ప్రభాతవార్త :** కోవూరులోని ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్‌డబ్ల్యూవో తిరుపతయ్యను ఆ యన పరిధిలో ఉన్న సంక్షేమాధికారులు పుష్పగు చ్ఛం, శాలువాతో ఘనంగాసత్కరించారు. ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. సంక్షేమాధికారులు జి. రాంబాబు, ఆర్. పద్మమ్మ, సీహెచ్ మేరీ సుప్రజ, జ్యోతిరాణి, సుభాషిణి, నాగలక్ష్మి, ఏ. రవికుమార్, కార్యాలయ పర్యవేక్షకులు దయాకర్‌లు ఉన్నారు.

## ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**కోవూరు,జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవ త్సరం రావడంతో కోవూరులోని అన్ని ప్రధాన దేవా లయాలు భక్తులతో పోటెత్తాయి. కోవూరు లోని స్థా నిక వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రాత: కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్త లుగా పోలుదాసు శ్రీనివాసులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్రస్వామి, తదితరులు ఉన్నారు.

## అధికారులు, ప్రముఖుల రాకతో సందడిగా మారిన మంత్రి నారాయణ నివాసం



**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరులోని మంత్రి పొంగూరు నారాయణ నివాసంలో కొత్త సంవ త్స రం వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ కీయ ప్రముఖులు, అధికారులు, టిడిపి నే తలు ఆయనకు శుభాకాంక్షలు చెప్పేం దుకు పోటీపడ్డారు. ఉదయం నుంచి ఆ యన నివాసానికి కార్యకర్తల రాక పెరి గింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన నేతలను మంత్రి పొంగూరు నారాయణ ఆప్యాయంగా పలక రించారు. అభిమానుల కోరిక మేరకు కేక్ కట్ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నేతలు ఆయనను గజమాలతో ఘనంగా సత్కరించారు. ప్రజలు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. పలువురు ప్రముఖులు మంత్రికి పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులకు విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసమే మేము ఉన్నామని, అహర్నిశలు వారి శ్రే యస్సు కోసం పాటుపడతామని మంత్రి నారాయణ తెలిపారు.. స్థానిక నివాసంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేక్ కట్‌చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టనష్టాలకు తోడుగా ఉంటామన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు చిన్నకష్టం వచ్చినా పరిష్కరించి.. వారికి తోడుగా ఉంటామన్నారు.. కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షి ంచారు.

## రూప్ కుమార్ యాదవ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దార్ల వెంకటేశ్వర్లు




**నెల్లూరు, జనవరి 1, ప్రభాతవార్త -వైద్యం** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇన్‌చార్జిమేయర్ రూప్‌కుమార్ యాదవ్ చేత భారీ కేక్‌కట్ చేయించి అనంతరం భారీ గజమా లతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దార్ల వెంకటేశ్వర్లు, వారి మిత్రబృందం.

## కలెక్టర్‌ను కలిసిన ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నాయకులు




**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 1, ప్రభాతవార్త** నూ తనంగా ఎన్నికైన ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లని నూతన సంవత్సరం సందర్భంగా మ ర్యాదపూర్వ కంగా కలిసి ఏపీ ఎన్జీవో క్యాలెండర్, డైరీని విద్యార్థు లకు డిక్షన రీలును అందజేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షుడు నంది మండలం ఆంజనేయ వర్మ, ట్రెజరర్ సివిఎంవి ప్రసాద్‌రెడ్డి, ఆర్గనైజ్ సెక్రెటరీ లక్కాకుల పెంచలయ్య, కార్యవర్గ సభ్యులు కే రాజేంద్రప్రసాద్, పి కిరణ్ కుమార్, పి సతీష్ బాబు, ఎన్ గిరిధర్, పి రవికుమార్, కే సురేష్, ఎం రాజేంద్ర, పి రమ్య,నగర అధ్యక్ష కార్యదర్శులు చిలకా రామకృష్ణారెడ్డి, కృష్ణ కుమార్, మధు, శంషుద్దీన్, మహిళా వింగ్ నేతలు స్వర్ణలత మహిళ చైర్ పర్సన్ ఎల్ నవోదయ కన్వీనర్ జి లక్ష్మి,ఎస్ జానకి, కే ప్రసన్న, కే అన్నపూర్ణ, పి సునీత, ఎస్ డి మెహర్ తాజ్, ఎస్ కే షకీరా పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వసతి గృహాలలో పేద విద్యార్థులు వాషింగ్ మెషిన్ బహుకరణ



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 1, ప్రభాతవార్త** ప్రభుత్వ వసతి గృహాలలో వసతి గృహాలలో ఉండి చదువు కుంటు న్న పేద విద్యార్థులు బట్టలు ఉతుక్కో వ డానికి పడుతున్న ఇబ్బందులను దృ ష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ సూచన మేరకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (ఎస్‌సి మోర్చా) బైరి శ్రీనివాస్, పోలు దాసు రాజేష్‌ల ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ బంగళాలో కలెక్టర్‌ని కలిసి వాషింగ్ మెషిన్‌ను అంద జేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు చల్లగుండ్ల సాయి ప్రసాద్, జరుగుమల్లి జయకుమార్, నటుకుల కిషోర్ కుమార్, కొర్రపాటి శ్రీధర్, మిరియాల చంద్ర, ఆరుముళ్ల సురేష్, తిరివీధి హరినారాయణ, వీరబొమ్మ మారుతి రవికృష్ణ, పద్మనాభుని హరి, పెసల మురళి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 1, ప్రభాతవార్త** జిల్లా నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వే డుకలు ఘనంగా జడ్పీ చైర్ పర్సన్ జెడ్పీచైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీ కార్యాలయ సిబ్బం ది సమక్షన కేక్ కటింగ్ నిర్వహించారు. జడ్పి సీఈఓ శ్రీధర్ రెడ్డి, జెడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్‌రావు, జెడ్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి ఆనంను కలిసిన చెన్ను అశోక్ రెడ్డి



**రాపూరు,జనవరి 1ప్రభాతవార్త** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట దేవాదా య,ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని గురువారం రాపూరు మండల తెలుగు దేశం పార్టీ ఆధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలి సారు. మంత్రి ఆనంకు శాలువా కప్పి, పూలబొకేతో నూ తన ఆంగ్ల సంవ త్సర శుభాకాంక్షలు తెలిపారు.ఆయనతో పాటు రాపూరు మండల జెఏసి నాయకులు కూడా మంత్రిని కలిసి రాపూరు మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కోనసాగేలా కృషి చేసిన ఆనం రామనారాయణ రెడ్డికి శాలువా కప్పి, పూలమాలతో ఘన సత్కారం నిర్వహించారు.రాపూరు క్లస్టర్ ఇన్‌చార్జ్ నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, డాక్టర్ వంకివోలు వంశీ రెడ్డి, జెఏసి నాయకులు రాపూరు ఏయంసీ డైరెక్టర్ సికిందర్, రాపూరు పంచాయితీ 7వ వార్డు సభ్యురాలు ఆరీఫా తదితరులున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన పుట్టా దంపతులు
### జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా దంపతులకు ఘన సన్మానం




**బుచ్చి జనవరి 1 ప్రభాతవార్త** బుచ్చి రెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ నూతన సంవత్సరం పురస్కరించుకొని మున్సిపల్ కార్మికు లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.వారికి చీరలు స్వీట్ బా క్సులు అందజేశారు. కొట్టాలు గ్రామా నికి చెందిన గ్రామ ఉపసర్పంచ్ సందాని పలువురు అభిమానులు పుట్టా సు బ్రమణ్యంనాయుడు, పుట్టా లక్ష్మీకాంత మ్మనుశాలువాలు కప్పిఘనంగా సన్మానించారు.పుట్టా సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతు నూతన సంవత్సరం సందర్బంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి తన చిరకాల మిత్రుడైన టిడిపి జిల్లా అద్యక్షులు బీదరవి చంద్రకు, యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డికి చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీకి, జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యాయక్షులు ఎంవి శేషయ్యకు,రూరల్ బ్యాంకుచైర్మన్‌ఏటూరు శివరా మకృష్ణారెడ్డి,వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్లవిజయలక్ష్మ మ్మ కి,సీనియర్ నాయకులు కోడూరు కమ లాక ర్‌రెడ్డికి నగర అద్యక్షులు గుత్తా శ్రీనివాసలు ,టిడిపి,జనసేన,బిజెపి నాయకులకు,వైస్ చైర్మన్ల కు,కౌన్సిలర్లకు వారు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.అలాగే నూతన సంవత్సరం పురస్కరించుకొని 2026లో అం దరికి మంచిజరగాలని జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామికామాక్షితాయి ఆశీస్సులకు అందరికిఉండాలని ఆయన కాంక్షించారు. నిత్యంప్రాణాలకు తెగించి ఎండనక,వాననక సేవ చేస్తున్న మున్సిపల్ కార్మికులసేవలు అనిర్వ చనమని వారు దేవుళ్ళతో సమానమని కొనియాడారు. ఈ సందర్భంగా వారికి చీరలు,స్వీట్లు అందజేశారు.